క్లుప్తంగా...

బీడీఎల్‌లో అరుదైన స్టాంపులపై ఎగ్జిబిషన్



సంతోష్‌నగర్: బీడీఎల్‌లో సోమవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ జీవితం, రచనలను వివరిస్తూ బీడీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ ఉపేందర్ వెన్నం సేకరించిన అరుదైన స్టాంపులపై ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌ను పలువురు సందర్శించారు.

'డబుల్' ఇళ్ల పట్టాలు అందజేత



ఇళ్ల పట్టాలను అందజేస్తున్న బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు మిత్ర అభిషేక్ తదితరులు

జియాగూడ: బీఆర్‌ఎస్ ప్రభుత్వం దశలవారీగా నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేస్తుందని బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు మిత్ర అభిషేక్ అన్నారు. సోమవారం కొల్లూర్‌లో 3వ విడత డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను ఆయన చేతుల మీదుగా జియాగూడ నిరుపేదలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు ఉమేష్ మహేష్కర్, సందీప్‌లాల్ యాదవ్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలే బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెబుతారు'



గౌరీ సతీష్

అబిడ్స్: మోసాలకు నిలయంగా మారిన బీఆర్‌ఎస్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇస్తే బీఆర్‌ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసి తామే తెచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటుందన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వాస్తవాలన్ని ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఈ ఎన్నికల్లో అధికారంలోకి తెస్తారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీని ఇంటికి పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బీఆర్‌ఎస్ కేంద్రంలోని ప్రధాని మోదీతో మిలాఖత్ అయ్యి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు.

సన్మానం



కృష్ణయాదవ్‌ను సత్కరిస్తున్న మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

చార్మినార్: మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ బీజేపీలో చేరిన అనంతరం బీజేపీ సీనియర్ నాయకుడు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీని తన నివాసంలో కలిసి పవిత్ర ఇస్లాం ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తాఫా జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సి.కృష్ణయాదవ్‌ను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు.

విద్యావేత్తకు సత్కారం



పూర్ణచందర్‌రావును సత్కరిస్తున్న చంద్రప్రకాష్, సూర్యానాయక్

నాంపల్లి: అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యాన్ని సముపార్జించిన మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు గాంధీభవన్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీభవన్ ట్రస్టీ చంద్ర ప్రకాష్‌రావు అధ్యక్షతన సోమవారం జరిగాయి. గాంధీ భవన్ గ్రంథాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విద్యావేత్త, ఆంధ్ర మహిళా సభ పూర్వ కార్యదర్శి పూర్ణచందర్‌రావు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు ఎం.సూర్యా నాయక్, పి.వి.ప్రభాకర్ రావు ఉదయవర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కేరళ తెలంగాణ హెరిటేజ్ ఫెస్టివల్

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడమీ, కేరళ రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మూడు రోజులుగా రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్న కేరళ తెలంగాణ హెరిటేజ్ ఫెస్టివల్ సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. ఇరు రాష్ట్రాల సంస్కృతులను తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. అంతకు ముందు కేరళ రాష్ట్ర నృత్య ప్రదర్శనలు నాటకాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

జాతిపితకు ఘన నివాళి

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సోమవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మహాత్ముడి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవను గుర్తు చేసుకున్నారు. పలు ప్రాంతాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



ఎంజీబీఎస్‌లో.. ఆర్‌ఎం.శ్రీధర్ తదితరులు



గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఓబీసీ సెల్ కన్వీనర్ దిడ్డి పెంటయ్య తదితరులు



నివాళులర్పిస్తున్న ఎగ్జిబిషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ వనం సత్తేందర్, సెక్రెటరి హన్మంతరావు తదితరులు



పురానాపూల్‌లో.. స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ జనరల్ సెక్రెటరి నిర్మల్‌కుమార్ యాదవ్ తదితరులు



కార్వాన్‌లో.. బీఆర్‌ఎస్ నాయకులు జీవన్‌సింగ్, భాస్కర్ తదితరులు



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు కృష్ణ తదితరులు



నివాళులర్పిస్తున్న టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్‌ఎం.ముజీబ్ హుస్సేని తదితరులు



చాంద్రాయణగుట్టలో.. పర్వతాల రాజేందర్ తదితరులు



డీఆర్‌డీఓ టౌన్‌షిప్‌లో.. చీఫ్ ఇంజినీర్ అండ్ ఎస్టేట్ మేనేజర్ షేక్ గౌస్ మొహిద్దీన్, ఉద్యోగులు



నివాళులర్పిస్తున్న ఎస్.పి.క్రాంతి కుమార్, నవీన్ కుమార్, కోటేశ్, భాను ప్రసాద్, చంద్రకాంత్, ప్రణీత్



అన్నదానం చేస్తున్న పురానాపూల్ కార్వాన్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు



గౌలిపురా డివిజన్ అధ్యక్షులు రఘుకాంత్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి



గౌలిపురాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్, కృష్ణకుమార్ తదితరులు



గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో...



గోల్కొండ రిసాలబజార్‌లో.. సాయిబాబాచారి తదితరులు



నివాళులర్పిస్తున్న కె.ఎస్.ఆనందరావు



నివాళులర్పిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్‌యాదవ్, సభ్యులు



దూద్‌బౌలిలోని కస్తూర్బా పాఠశాలలో..



ఉస్మానియా ఆసుపత్రిలో .. డాక్టర్ నాగేందర్ తదితరులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పరిసరాలను శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు ఉమామహేంద్ర



ఉప్పుగూడలో పరిసరాలను శుభ్రం చేస్తున్న నాయకులు

చార్మినార్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బీజేపీ నాయకుడు టి. ఉమామహేంద్ర అన్నారు. సోమవారం చార్మినార్ నియోజకవర్గంలోని పార్థివాడ, పురానాపూల్ తదితర ప్రాంతాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ నాయకుడు టి. ఉమామహేంద్రతో పాటు పలువురు నాయకులు పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. బల్బీర్ సింగ్, రంజిత్ సింగ్, ప్రకాశ్ గౌడ్, ఇంద్రకాంత్, శ్యామ్, వెంకటేశ్, లడ్డూ, ముఖేశ్, సురేందర్ పాల్గొన్నారు.

ఉప్పుగూడ డివిజన్ బీజేవైఎం ఆధ్వర్యంలో..

గౌలిపురా: ఉప్పుగూడ డివిజన్ బీజేవైఎం ఆధ్వర్యంలో ఉప్పుగూడ జెండా నుంచి మంగళ్‌ముఖి హనుమాన్ ఆలయం వరకు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి, బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, యువ మోర్చా భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు శివచంద్రగిరి, నాయకులు కౌడి మహేందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, పెండం లక్ష్మణ్, ధీరజ్, రఘు, మహేందర్, సతీష్, సుభాష్, జగన్, రాజేశ్ పాల్గొన్నారు.



మొఘల్‌పురాలో..

మొఘల్‌పురా డివిజన్‌లో..

యాకుత్‌పురా: స్వచ్ఛ భారత్ మిషన్ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ పాశం సురేందర్ సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. మొఘల్‌పురా డివిజన్‌లోని సుల్తాన్‌షాహీ, వాల్మీకినగర్, ఎల్‌బీఎస్‌నగర్, గాంధీపురా ప్రాంతాల్లో స్వచ్ఛ భారత్ చేపట్టారు. సిద్ధేశ్వర్ సింగ్, అశోక్ రాజు, మహేంద్ర, పద్మావతి, సంతోష్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



మహమ్మద్ నవాజీస్ (ఫైల్)

గౌలిపురా: వ్యక్తి అదృశ్యమైన ఘటన భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం..తలాబ్‌కట్టా ఆమన్‌నగర్ ప్రాంతానికి చెందిన ఆర్జు ఖతూన్, మహమ్మద్ నవాజీస్ (31)లు దంపతులు. నవాజీస్ గాజుల తయారీ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటాడు. మహమ్మద్ నవాజీస్ గతనెల 30న మార్కెట్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబసభ్యులు స్థానిక ప్రాంతాలు, స్నేహితులు, బంధువుల వద్ద వాకబు చేయగా.. ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. దీంతో తన భర్త కనిపించడం లేదని ఖతూన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అరసం రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

సుల్తాన్‌బజార్: అభ్యుదయ రచయితల సంఘం (అరసం) తెలంగాణ రాష్ట్ర మూడవ మహా సభలు సోమవారం బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరిగాయి. ఈ సందర్భంగా అరసం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఆర్వీ రామారావు, రాష్ట్ర అధ్యక్షులుగా పల్లేరు వీరస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాప్రోలు సుదర్శన్, రాష్ట్ర కార్యానిర్వాహక కార్యదర్శిగా కేవీఎల్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆయాచితం శ్రీధర్‌లతో పాటు అరసం నేతలు పాల్గొన్నారు.

వైభవోపేతంగా సంస్కృతి కళా వైభవం

నాంపల్లి: సంస్కృతి కళాధార, శ్రీ చారుచంద్ర కూచిపూడి నాట్యానికేతన్ సంస్థల సంయుక్త నిర్వహణలో సోమవారం రాత్రి నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో సంస్కృతి కళా వైభవం పేరిట నాట్య, నృత్య, వాద్య, సంగీత ప్రదర్శనలు వైభవోపేతంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా సినీ నటుడు డాక్టర్ సుమన్ తల్వార్ హాజరయ్యారు. వేదికపై అద్భుతంగా ప్రదర్శించిన చిన్నారి కళాకారులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకులు ఎస్.లక్ష్మి సామ్రాజ్యం, నటులు మాగంటి వేణు బెనర్జీ, సంస్కృతి కళాధార సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఎ.కల్యాణ్‌శాస్త్రి, శ్రీ చారుచంద్ర కూచిపూడి నాట్యానికేతన్ సంస్థ నిర్వాహకులు శివ ప్రసాద్, భార్గవి పాల్గొన్నారు.



చిన్నారి కళాకారులను అభినందిస్తున్న హీరో సుమన్

జీఎన్‌ఐటీఎస్‌కు ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు

గోల్కొండ: షేక్‌పేట్‌లోని జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు వరించింది. దక్షిణ భారత దేశంలోనే అత్యుత్తమ మహిళా ఇంజినీరింగ్ కళాశాలగా ఎంపికైన సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపల్ కె.రమేష్‌రెడ్డి ఈ అవార్డు అందుకున్నారు. గత 25 ఏళ్లుగా అత్యుత్తమ సాంకేతిక విద్యాబోధన గావిస్తున్నందుకు తమకు ఈ అవార్డు లభించిందని ఏసియా టూడే రిసర్చ్ అండ్ మీడియా వారు తమకు ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు ఎంతో గర్వంగా ఉందని ఈ సందర్భంగా డాక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు.



గవర్నర్ చేతుల మీదుగా ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు అందుకుంటున్న జీఎన్‌ఐటీఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్‌రెడ్డి

పారిశుద్ధ్య పనుల్లో అశ్రద్ధ వహించొద్దు: ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: పారిశుద్ధ్య పనుల్లో అశ్రద్ధ కనబరిస్తే వెంటనే చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. సోమవారం ఆయన గోల్కొండ ఎండీ లైన్స్‌లోని ఒవైసీ కమ్యూనిటీహాల్‌లో పారిశుద్ధ్య పనులపై జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా పారిశుద్ధ్యంపై తనకు ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. తాను బస్తీలు, కాలనీల్లో పర్యటించానని అయితే అక్కడక్కడ పారిశుద్ధ్య పనులు కుంటుపడ్డ విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. పారిశుద్ధ్య ఎస్‌ఎఫ్‌ఏలు, ఇతర ఉన్నతాధికారులు ప్రతినిత్యం తమతమ ఏరియాల్లో పర్యటించి పనులను పర్యవేక్షించాలని ఆయన సూచించారు. వర్షాకాలంలో బల్దియా వారు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ చెత్తను తొలగించేందుకు వాహనాలు కేటాయించాయని అన్నారు. దీనికి తోడు పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను కూడా పెంచి ఎప్పటికప్పుడు చెత్త ఊడ్చే కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎంహెచ్‌ఓ డాక్టర్ పి.అనురాధా, నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, టోలిచౌకి డివిజన్ అధ్యక్షుడు హారూన్‌ఫరాన్, బదరుద్దీన్, సయ్యద్ జబ్బార్ తదితరులున్నారు.



గోల్కొండ ఎండీ లైన్స్‌లో పారిశుద్ధ్యపై జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌసర్

అందరికీ ధన్యవాదాలు



కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్

చార్మినార్: పాతబస్తీలో అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో జంట ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ముగిసేయని దక్షిణ మండలం పీస్ కమిటీ సభ్యుడు కాశమోని శ్యామ్‌రావు ముదిరాజ్ అన్నారు. గణేష్ నిమజ్జనోత్సవాలతో పాటు మిలాద్–ఉన్–నబీ ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా పలువురు సోమవారం ఆయనను పూలమాలతో సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ..దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య నిరంతర కృషి ఫలితంగానే పాతబస్తీలో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. డీసీపీ పర్యవేక్షణలో స్థానిక ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులు నిరంతరం శ్రమించారని..అలాగే ఇరువర్గాల ప్రజలు పూర్తిగా సహకరించారని అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం



అబిడ్స్: సేవా భారతి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గ్రీన్‌లాండ్స్ డాక్టర్ ఈశ్వర్ చంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మెగా వైద్య శిబిరం జరిగింది. సీతారాం బాబులోని ఆస్పత్రిలో జరిగిన ఈ వైద్య శిబిరంలో 800 మందికి వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించి మొత్తం 950 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్), కిమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో జరిగిన ఈ శిబిరంలో సేవా భారతి రాష్ట్ర సంఘటన మంత్రి వాసుజీ, లయన్స్ క్లబ్ ప్రతినిధి విద్యా భూ, డాక్టర్ గీత విజేందర్ రెడ్డి (యూకే) 30 మంది వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించారు. సీతారాంబాగ్ పరిసరాల్లోని లక్ష మందికి వైద్య సేవలు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని వాసుజీ తెలిపారు.

వాటర్‌బోర్డు ఉద్యోగుల సంక్షేమానికి కృషి

అబిడ్స్: మెట్రో వాటర్‌బోర్డులో ఉద్యోగుల సంక్షేమానికి ఎంప్లాయీస్ యూనియన్ 24గంటల పాటు అందుబాటులో ఉండి వారికి అండగా నిలుస్తుందని వాటర్‌బోర్డు ఎంప్లాయీస్ యూనియన్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు జి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. వాటర్‌బోర్డులో ఉద్యోగులు, కార్మికులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా బోర్డు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అన్ని సెక్షన్‌లు, అన్ని వాటర్‌బోర్డు కార్యాలయాల్లో ప్రతిరోజూ పర్యటించి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. లక్ష్మీనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సి.రాజు, ఎ.ఉదయ్, ప్రేమ్‌కుమార్, శంకర్, శాల్మాన్ రాజు, బాలకిషన్, కొముదయ్య, సయ్యద్ షబ్బీర్, కృష్ణ, జె.శంకర్ పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణను సత్కరించిన ఉద్యోగులు

మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి

విజయనగర్‌కాలనీ: మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో పలు చోట్ల నూతనంగా రూ.3.7 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కులమతాలకు అతీతంగా అన్ని బస్తీలు కాలనీల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, సివరేజ్, తాగునీరు, వీధి విద్యుత్ దీపాలు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆయన స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్, ఆసిఫ్‌నగర్ కార్పొరేటర్ గౌసియా సుల్తానా, ఏరియా ప్రెసిడెంట్ షేక్ మహ్మద్, ప్రైమరీ యూనిట్ నాయకులు మహ్మద్ మూసా పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

కేసీఆర్ ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శం



మహిళకు పట్టాను అందజేస్తున్న నందకిశోర్ వ్యాస్ బిలాల్, గడ్డం శ్రీనివాస్ యాదవ్

అబిడ్స్: సీఎం కేసీఆర్ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో అర్హులైనవారికి సోమవారం నిజాం కళాశాల గ్రౌండ్ నుంచి తీసుకువెళ్లి అమీన్‌పూర్, కొల్లూర్ ప్రాంతాల్లో డబుల్‌బెడ్‌రూమ్ పట్టాలను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా నందకిశోర్ వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ..గోషామహల్ నియోజకవర్గంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం జోరుగా కొనసాగుతుందన్నారు. గతంలో కాంగ్రెస్, బీజేపీలు బీఆర్‌ఎస్‌పై తప్పుడు ప్రచారాలు చేశాయన్నారు. ఈ ఎన్నికల్లో గోషామహల్‌లో బీఆర్‌ఎస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పప్పుమాత్రే, కోటి శైలేష్ కురుమ, సంతోషి, అనిత తదితరులు పాల్గొన్నారు.